## ప్రత్యేక దీపాలంకరణలో శ్రీచింతల వేంకటరమణస్వామి దేవాలయం

- వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న దేవాలయం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన జెసి ప్రభాకర్‌రెడ్డి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, జనవరి 8 ప్రభాతవార్త**

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి దేవాలయాన్ని ప్రత్యేక దీపాలంకరణలో ముస్తాబుచేస్తున్నారు. ఈ నెల 10వతేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశిని అంగరంగవైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. బుధవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా వుంచడం కోసం ప్రత్యేక కార్యాచరణ మొదలుపెట్టారు. ఆలయ ప్రహరీగోడ చుట్టుపక్కల రోడ్డుకు ఇరువైపులా వున్న మట్టి కుప్పలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు జె.సి ప్రభాకర్‌రెడ్డి సూచించారు.

## నా భూమి నాకు ఇప్పించండి మహాప్రభో

- మంత్రులను కలిసినా న్యాయం చేయరా ?
-అధికారుల తీరుపై రైతు నాగేశ్వర్‌రెడ్డి వినూత్న ప్రదర్శన
- న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం



మెడలో బోర్డు వేసుకుని నిరసన తెలుపుతున్న రైతు

**తాడిపత్రిటౌన్, జనవరి 8 ప్రభాతవార్త**

నా భూమి నాకు ఇప్పించండి మహాప్రభో అంటూ తాడిపత్రి మండలం కావేరిసముద్రం గ్రామానికి చెందిన గడ్డం నాగేశ్వర్‌రెడ్డి తహశీల్దార్ వద్ద మొరపెట్టుకున్నారు. కావేరిసముద్రంలో రెవెన్యూ అధికారులు బుధవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. అయితే ఇదే గ్రామానికి చెందిన రైతు గడ్డం నాగేశ్వర్‌రెడ్డి తన మెడలో ఒక బోర్డు వేసుకుని గత 5 సంవత్సరాల నుండి నాకు న్యాయం జరగలేదంటూ ఏ అధికారి వద్దకు వెళ్లినా స్పందన లేదని నాకు న్యాయం చేసి నా భూమిని ఇప్పించాలంటూ రైతు నాగేశ్వర్‌రెడ్డి బోర్డు వేసుకుని రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో కనిపించడంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. తహశీల్దార్ రజాక్‌వలి తన భూమిని పాసుపుస్తకంలో ఎక్కించాలని వినతిపత్రం అందచేయగా అర్జీని స్వీకరించిన అధికారులు విచారణ చేస్తామని రైతు నాగేశ్వర్‌రెడ్డిరెడ్డికి బదులిచ్చారు. అనంతరం రైతు నాగేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి తిరగని కార్యాలయం లేదన్నారు. అధికారుల దృష్టికి ఎన్నిమార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేదన్నారు. చివరికి ప్రభుత్వం మారిన తరువాత విజయవాడకు వెళ్లి మంత్రి నారా లోకేష్, మంత్రి అనగాని సత్యప్రసాద్‌ల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అక్కడి నుండి ఇక్కడికి నోటీసులు వచ్చాయన్నారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని వాపోయారు. న్యాయం జరగకపోతే సిఎంఒ కార్యాలయం ముందరే ఆత్మహత్య చేసుకుంటానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**తహశీల్దార్ వివరణ :** ఈ విషయంపై తహశీల్దార్ రజాక్‌వలి మీడియాతో మాట్లాడుతూ కావేరిసముద్రం సర్వే నెంబర్ 733లో 14.53 ఎకరాలు వుందన్నారు. అందులో 13.20 ఎకరాలకు 7 మందికి పట్టాదారుపుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు మిగులు భూమి కింద 1.32 ఎకరాలు వుందని మిగత విస్తీర్ణం కోసం 7 మంది పట్టాదారులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు. విచారణ చేసి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

## హెచ్‌ఎంపివి వైరస్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన

**యల్లనూరు, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం హెచ్‌ఎంపివి (హ్యూమన్ మెటా న్యూమో వైరస్)పై సిబ్బందికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ వైరస్ కారణంగా ప్రజలెవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువ వున్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా వుంటుందన్నారు. ఈ వైరస్ సోకిన వారి దగ్గు తుమ్ముల ద్వారా వెలువడే తుంపర్ల ద్వారా వారితో సన్నిహితంగా మెలగడం, వారితో కరచాలనం చేయడం వంటి చర్యలు ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందన్నారు. వైరస్ సోకిన 3 రోజుల నుండి 10 రోజులలోపు ఈ వ్యాధి లక్షణాలు బయటపడతాయన్నారు. ఈ వైరస్ సోకిన వారికి సాధారణ జలుబు లాంటి లక్షణాలు వుంటాయన్నారు. జలుబు, దగ్గు ముక్కుదిబ్బడ గొంతు శ్వాశ సంబంధిత సమస్యలు కూడా కనిపిస్తాయన్నారు. వైరస్ వ్యాధిని నిరోధించడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలన్నారు. 20 సెకెన్ల పాటు సబ్బుతో నీటితో చేతులు తరుచూ శుభ్రం చేసుకోవాలని దగ్గినప్పుడు తుమ్మినప్పుడు ముక్కు నోటిని చేతి రూమాలుతో అడ్డం పెట్టుకోవాలన్నారు. రద్దీ ప్రదేశాలకు దూరంగా వుండాలన్నారు. బయటకు వెళ్లాల్సి వస్తే మాస్క్‌ను ధరించాలన్నారు. ఈ వైరస్ సోకినట్లు అనుమానం వుంటే వైద్యుల సలహాల మేరకు మందులు వాడాలని ఎటువంటి సొంత వైద్యం తీసుకోకూడదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ లక్ష్మీనారాయణమ్మ, పిహెచ్‌ఎన్ దీనకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.రాము, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఒఆర్‌డి బూతు పురాణం

**పుట్లూరు, జనవరి 8 ప్రభాతవార్త**

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న జిలాన్‌బాష ఆయన నోటికి వచ్చినట్లు దుర్భాషలాడడంపై పలువురు విమర్శించుకుంటున్నారు. నేను చెప్పిందే వేదం నేను ఎవరికి భయపడనని పత్రికలో వ్రాయలేని విధంగా పదజాలంతో స్థానిక కార్యాలయంలో మీడియాను దూషించారు. ఇటీవల ఆయనపై కొన్ని ఆరోపణలు రావడంతో వివిధ పత్రికల్లో కథనాలు ప్రచురించడం జరిగింది. అయితే వీటిపై తేదేపా నాయకుల ముందరే మీడియాను కించపరిచేవిధంగా దుర్భాషలాడారు. కార్యాలయంలో నోటికి వచ్చినట్లు మాట్లాడడంపై పలువురు నివ్వెరపోతున్నారు. ఆయనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సిసి రోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**యల్లనూరు, జనవరి 8 ప్రభాతవార్త**

యల్లనూరు మండల కేంద్రంలో దాదాపు 16 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి బుధవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ భూమిపూజ చేశారు. అలాగే 53 లక్షల రూపాయలతో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామాల్లో దాదాపు 4,500 వేల కోట్ల రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజల మన్ననలు పొందడం చాలా సంతోషంగా వుందన్నారు. సంక్రాంతి పండుగలోపు నియోజకవర్గం వ్యాప్తంగా మంజూరైన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ గ్రామంలో అనేక చోట్ల, జెడ్‌పిహైస్కూల్ వద్ద అధ్వాన్నంగా వున్న డ్రైనేజి వ్యవస్థను గమనించారు. వెంటనే సంబంధిత అధికారులు డ్రైనేజీలు శుభ్రం చేయించాలని ఆదేశించారు. డ్రైనేజి సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, మాజీ జెడ్‌పిటిసి కొత్తమిద్దె వెంకటరమణ, సర్పంచు కుళ్లాయప్పనాయుడు, టిడిపి నాయకులు చంద్రశేఖర్‌నాయుడు, రామకృష్ణారెడ్డి, అనిల్‌కుమార్‌నాయుడు, దొడ్లో సుబ్బరాయుడు, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

- తహశీల్దార్ శేషారెడ్డి



మాట్లాడుతున్న తహశీల్దార్ శేషారెడ్డి

**పుట్లూరు, జనవరి 8 ప్రభాతవార్త**

సమస్యల పరిష్కాకం కోసమే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ శేషారెడ్డి తెలిపారు. మండలంలోని చిన్నమల్లేపల్లి, గరుగుచింతలపల్లి గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా 146 అర్జీలను స్వీకరించారు. ఇందులో 54 అర్జీలను పరిష్కరించగా మిగిలిన వాటిని కూడా నిర్ణీత సమయంలోపు తప్పక పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 23 మద్యం బాటిళ్లు స్వాధీనం

**పెద్దవడుగూరు, జనవరి 8 ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

మండలంలోని దిమ్మగుడి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చాకలి శంకర్ అనే వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చాకలి శంకర్‌ను అదుపులోకి అతని వద్ద నుండి 23 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉత్సాహంగా కొనసాగిన జె.సి క్రికెట్ టోర్నమెంట్



బెస్ట్ బౌలర్ అవార్డును అందచేస్తున్న రామచంద్ర

**తాడిపత్రిటౌన్, జనవరి 8 ప్రభాతవార్త**

తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ మూడవ రోజు ఉత్సాహంగా సాగింది. టోర్నమెంట్ తిలకించేందుకు పట్టణ ప్రజలు పాఠశాల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. రంజీట్రోఫీ తరహాలో టోర్నమెంట్‌ను నిర్వాహకులు కౌన్సిలర్ విజయకుమార్, సీనియర్ క్రీడాకారులు కందన్, సుధీర్‌లు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రేక్షకులు మ్యాచ్‌ను తిలకించేందుకు ఎల్ఇడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయడం క్రీడాకారులను ఉత్తేజపరిచేందుకు చీర్‌గర్ల్స్‌చే డ్యాన్ ప్రోగ్రామ్ సైతం ఏర్యాటు చేయడం ఆకర్షణీయంగా మారింది. మ్యాచ్ జరుగుతున్న తీరును కామెంట్రీ ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా డిజె సౌండ్ ఏర్పాటు చేసి చాలా చక్కగా కామెంట్ నిర్వహించారు. మూడవ రోజు 14 టీములకు 7 మ్యాచ్‌లు నిర్వహించారు. మ్యాచ్‌లో బెస్ట్ బ్యాటింగ్ బెస్ట్ బౌలింగ్ అవార్డులను అంబేద్కర్‌నగర్ టిడిపి ఇన్‌చార్జ్ రామచంద్ర చేతుల మీదుగా ట్రోఫీలను అందచేశారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో టోర్నమెంట్ నిర్వహించడం హర్షించతగ్గ విషయమన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి జట్టు సభ్యులు క్రమశిక్షణతో మెలగాలని క్రీడాకారులకు ఆయన సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

**తాడిపత్రిటౌన్, జనవరి 8 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు కళాశాల ఆవరణలో రంగుల హరివిల్లులతో చక్కని ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలకు కళాశాల ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థినికి కూడా ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

## బ్లూమూన్‌లో సంక్రాంతి సంబరాలు

- ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయినీలు
- రంగుల ప్రవల్లికతో మెరిసిన బ్లూ మూన్ ప్రాంగణం
- బహుమతులను ప్రధానం చేసిన విద్యా సంస్థల కార్యదర్శి శ్రీదేవి



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**కదిరి, జనవరి 8 ప్రభాతవార్త**

కదిరి మున్సిపాలిటీ పరిధిలోని బ్లూమూన్ విద్యా సంస్థల ఆవరణంలో బుధవారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యా సంస్థల ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పెద్ద ఎత్తున, మహిళా ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని రంగరంగులతో మెరూపించే విధంగా ముగ్గులను తీర్చి దిద్దారు. రంగుల ప్రవల్లికతో ప్రాంగణంలో ముందుగానే సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బూ ్లమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేందుకు ముందస్తుగా తమ విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించామని అందులో భాగంగా ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యా సంస్థల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు పండుగల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసేందుకు ఉపయోగపడతాయన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి విద్యా సంస్థల కార్యదర్శి శ్రీదేవి బహుమతులను ప్రధానం చేశారు. అలాగే ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రరెడ్డి,పాఠశాల ఇన్‌చార్జ్ మాధవరెడ్డి, పిటి రామాంజినేయుల రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్బరీ సాగు, పట్టుపురుగుల పెంపకంపై అవగాహన

- పట్టు పరిశ్రమ శాఖ అధికారి వి.బాబాఫక్రుద్దీన్



పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, జనవరి 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌకన్నపేట, వెలిచలమల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పడమర నడింపల్లి చెందిన రైతు ఆర్.బ్రహ్మానందరెడ్డి, మ ల్బరీ తోటను పరిశీలించినట్లు పరిశ్రమ శాఖ అధికారి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మల్బరీ సాగు విస్తీర్ణం పెంచుకుని, పట్టు పరుగుల పెంపకం కొనసాగిస్తూ, నాణ్యమైన పట్టును ఉత్పత్తి చేసుకునే విధంగా రైతులు ముందుకు రావాలని ఇందుకోసం ప్రభుత్వం తరపున మల్బరీ సాగు కై ఎన్నో రకాల సబ్సిడి పథకానలు వర్తింప చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ప్రస్తుతం వేరుశనగ పంట 35 నుంచి 50 రోజుల మధ్య కాలంలో ఉన్నందున ఎకరాకు 200 కిలోల జిప్సం చల్లి రెండవ తవ్వకం జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వ్యవసాయ నాయకులు కృష్ణ, స్వర్ణకుమారి, హరి ప్రసాద్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని తహశీల్దారుకు వేడుకోలు

**నంబులపూలకుంట, జనవరి 8 ప్రభాతవార్త**



తహశీల్దారుకు విన్నవిస్తున్న బాధితురాలు

శ్రీ సత్యసాయి జిల్లా ఎన్‌పికుంట మండలం దిన్నవీుదవల్లిలో నివాసం ఉండే కోలాశివమ్మ వైఫ్/ఆఫ్ కోలా రామచంద్ర నేను 5.00 ఎకరాలు సాగు అనుభవం గత 40 సంవత్సరాలు ఉంది. డి-పట్టాకి దరఖాస్తు చేనుకున్నప్పుడు 991-2 4.16 సెంట్లను పట్టా మంజూరు చేసి ఉన్నారు. దీనిపై గత 20 సంవత్సరాలుగా తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్ల అరిగేలా తిరిగినా కాలయాపన చేస్తున్నారు తప్పా న్యాయం చేయలేదు. మాపై దయ ఉంచి మాకు జరిగిన అన్యాయంపై విచారించి మాకు రావాల్సిన 84 సెంట భూమిని ఇప్పుడు పొరపాటున ఆన్‌లైన్ చేసుకున్న పాపులమ్మ, వెంకట లక్ష్మమ్మ నుంచి తొలగించి మాకు న్యాయం చేయవలసినదిగా కోరుతున్నామని ఆయన అర్జీలో పేర్కొన్నారు.

## నాసిరకంగా తారు రోడ్డు ప్యాచులు

- వేసిన 24 గంటలు కూడా ఉండడం లేదు



వేసిన ప్యాచులు గుంతలు పడ్డాయి

**తనకల్లు, జనవరి 08 ప్రభాతవార్త:**

తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ నుండి అమ్మదగూరు రోడ్డు గుంతలు పడిన చోటు ప్యాచ్‌లు వేస్తున్నారు అయినా నాసిరకవమైన పనులు చేస్తున్నారని వాహనాదారులు వాపోతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్ల నిర్మాణాలు బాగా ఉండాలని వాహనాలు బాగుండాలని, ప్రజలు బాగుండాలని యాక్సిడెంట్లు జరగకూడదని ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు అయినా కాంట్రాక్టర్లు నాశిరకమైన పనులు చేసి బిల్లులు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గుంతలు పడిన రోడ్డును నల్లగా చేస్తున్నారన్నారు. వారి వెంట ఆర్ అండ్ బి ఉద్యోగులు ఉంటున్నారు అయినా వాళ్ళు కూడా నిర్లక్ష్యం వహిస్తూ రోడ్లు సరిగ్గా వేయడం లేదని ప్రజలు వాపోతున్నారన్నారు. కంకరలో ఆయిల్ వేసి కీలు తక్కువ వేస్తున్నారని అందువల్ల రోడ్లు ప్యాచులు సరిగ్గా పట్టధం లేదని ఎక్కడ వేసిన వెంటనే ఎగిరిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారన్నారు. పై అధికారులు వెంటనే ఆ రోడ్డుకు వచ్చి పరిశీలించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

## లక్ష రూపాయలు విరాళం అందించిన తలమర్ల శివమ్మ

**నల్లచెరువు, జనవరి 08 ప్రభాతవార్త:**

శ్రీ చిన్నమిట్ట శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణం కొద్దికాల వ్యవధిలో శరవేగంగా పనులు జరుగుతున్న నేపథ్యంలో అల్లుగుండు గ్రామానికి చెందిన తలమర్ల శివమ్మ భర్త లేట్ ఉత్తన్న నివాసయోగ్యమైన ఇల్లు లేకపోయినా, ఎటువంటి ఆదాయ వనరులు లేకపోయినా ఒంటరి జీవనం సాగిస్తున్నా ఆమె తన జీవనం కోసం పోగు చేసుకున్న మొత్తాన్ని అయ్యప్పస్వామి దేవస్థానం నిర్మాణం కొరకై రూ.1,01,116విరాళమును ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఆమె భక్తి భావానికి నిదర్శనం అని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వాములు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే



విద్యుత్ సమస్యను పరిష్కరిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, జనవరి 8 ప్రభాతవార్త**

ఎన్‌పికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ 48 గంటలలో పరిష్కరించారు. ఎన్‌పికుంట జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో విద్యుత్ సమస్య ఉ ందని హెచ్‌ఎం శిరీష సీనియర్ ఉపాధ్యాయులు రామాంజులు యాదవ్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి ఎమ్మెల్యే సంబంధిత డీఈతో మాట్లాడి తక్షణం సమస్య పరిష్కరించాలని తెలపడంతో ఏఈ సాలెహ్ బాషా తన సిబ్బందితో పాఠశాలలో ఉన్న సమస్యను పరిష్కరింప చేశారు. రామాంజులు యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు విద్యాలయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంది అని గతంలో కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థుల కోసం ఇన్వర్టర్, కంప్యూటర్లు, బోధనా సామాగ్రిని అందజేశారని తెలిపారు. అందుకుగాను పాఠశాల విద్యార్థుల తరపున స్కూల్ కమిటీ చైర్మన్ బాబ్జి ఉపాధ్యాయులు శివయ్య, సందీప్, రమణానాయక్, రమణ, గోవర్ధన్‌రెడ్డి, వరలక్ష్మి, జ్యోతి సిబ్బంది స్కూల్‌లో విద్యుత్ సమస్య శాశ్వతంగా పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత మహిళలపై అగ్రకులాల వారు దాడి



ఎఫ్ఐఆర్ కట్టండి అంటూ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటింగ్ కమిటి సభ్యులు

**తనకల్లు, జనవరి 08 ప్రభాతవార్త**

తనకల్లు మండల పంచాయితీ బత్తినివారిపల్లి కాపురం ఉంటున్న బూచుపల్లి జ్యోతి భర్త వీరనారాయణ, మాస్తేపల్లి లక్ష్మినరసమ్మ భర్త ఎం.శివన్న వీరిని దారికి అడ్డగించి నిర్దాక్షణంగా దాడి చేయడం జరిగింది. అగ్ర కులస్తుడైనటువంటి కోలా నాగరాజు తండ్రి వెంకటస్వామి, అతని భార్య ప్రతిభ వీరు ఇద్దరూ దళితులను కులము పేరుతో దూషించి, దాడి చేసి గాయాలతో ఉన్న వారిని ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటి సభ్యులు ఆరుద్ర శ్రీనివాసులు, చెరుకూరి గంగులయ్య మరియు కదిరి డివిజన్ డివిఎంసి మెంబర్ బసెట్లి రవీంద్ర, హెచ్‌ఆర్‌సిసిఐ కృష్ణప్ప, రాంప్రసాద్‌నాయక్, రైతు సంఘం వివి.రమణ, ఎం.శివన్న, సిపిఐ రెడప్ప, బి.శంకరనారాయణ, సుందరయ్య మొదలగువారు ఎస్సైని కలిసి బాధితులకు న్యాయం చేయాలని కోరగా వెంటనే ఎస్సై స్పందించి వారిపై ఎఫ్ఐఆర్ కట్టడం జరిగినది.

## ప్రత్యేక అలంకరణలో శ్రీరంగనాథుడు



శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

**తాడిపత్రిరూరల్, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి బుధవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## ఆదాని సిమెంట్స్‌లో ముగ్గుల పోటీలు



ముగ్గులు వేసిన దృశ్యం

**తాడిపత్రిరూరల్, జనవరి 8 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని తలారిచెరువు గ్రామ సమీపంలోని ఆదాని సిమెంట్స్ కర్మాగారంలో బుధవారం లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలైన రంగవల్లులు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను మరువకూడదనే ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులను న్యాయనిర్ణేతలు అందచేశారు. ఈ కార్యక్రమానికి చీఫ్‌ప్లాంట్ మేనేజర్ పివి క్రిష్ణయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలను కంపెనీ ఉద్యోగులు, కాలనీవాసులు ఆసక్తిగా తిలకించారు.

## గాలి జనార్దన్‌రెడ్డిచే నిర్మల తుంగభద్ర అభియాన్‌కు స్వాగతం

**బళ్లారి, జనవరి08, ప్రభాతవార్త**

న్యూఢిల్లీకి చెందిన జాతీయ స్వాభిమాన ఆందోళన, పర్యావరణ ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో చేపట్టిన నిర్మల తుంగభద్ర అభియాన్ బృహత్ జలజాగృతి పాదయాత్ర రాష్ట్రంలోని శృంగేరి నుంచి గంగావతికి చేరుకున్న నేపథ్యంలో స్థానిక సీబీఎస్ సర్కిల్‌లో పాదయాత్రకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొని అడుగులు వేశారు. ఇదే సందర్భంలో కల్మఠ శ్రీ కొట్టూరు మహాస్వామి, కాడా మాజీ అధ్యక్షుడు తిప్పేరుద్రస్వామి, శివరామేగౌడ, నాయకులు మనోహర్‌గౌడ, డి.కె.ఆగోలీ, వీరేష్, బీజేపీ పార్టీ నాయకులు, వివిధ సంఘసంస్థల పదాధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు శిక్షణ తరగతులు

పెనుకొండ జనవరి 8 ప్రభాతవార్త



మట్టి పరీక్షలు చేయు విధానం చూపిస్తున్న డిజిటల్ గ్రీన్ ప్రతినిధి

ఏ ట్ట ణ ం ల ో బుధవారం ఉద్యాన కార్యాలయంలో పలు శాఖల ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య మంత్రి దార్శనికతకు అనుగుణంగా ఉద్యాన రైతులకు అధునాతన సాంకేతికతను ఇవ్వాలనే ఉద్దేశంతో సత్యసాయి జిల్లాలోని పెనుకొండ, సికె పల్లి, రామగిరి, సోమందేపల్లి, రొద్దం మండలాలకు చెందిన 60 మందికి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు (విఎఎ), విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు (విహెచ్ఎ), విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్లుకు శిక్షణఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ వారి కిట్ ఉపయోగ్గించి రైతుల యొక్క పొలాలలో మట్టి పరీక్ష జరిపి కేవలం 15 నిమిషాల్లో మట్టి పరీక్ష యొక్క ఫలితాలు రైతులకు తెలియచేయడం,మరియు డిజిటల్ గ్రీన్ వారు అభివృద్ధి చేసిన ఫార్మర్.చాట్ ప్లాట్ఫ్నార ద్వారా సాంకేతికంగా రైతులకు సందేహాలు నివృత్తి చేసే విధానం పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లాలో టమాటా, మిరప, వేరుశెనగ వంటి కీలక పంటలకు ఉద్యానవన శాఖ, డిజిటల్ గ్రీన్ సంయుక్తంగా అమలు చేస్తున్న ఈమిర్చా ప్రాజెక్టులో భాగంగా శిక్షణ నిర్వహించారు. శిక్షణ పొందిన ఉద్యోగులు తమ గ్రామాలలో కార్యక్రమాలను అమలు చేయడానికి కార్యాచరణను రూపొందించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రాంప్రసాద్ డిజిటల్ గ్రీన్ ప్రతినిధి జి. శ్రీకాంత్ ప్రవర్షిణి పాల్గొన్నారు.

## విషపు గుళికల మింగి యువకుడి ఆత్మహత్య

విడపనకల్లు జనవరి 08 ప్రభాత వార్త :



ఆత్మ హత్య చేసుకున్న హరి కృష్ణ ( ఫైల్ ఫోటో )

మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన హరికృష్ణ (25) మంగళవారం రాత్రి విషపు గుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. హరికృష్ణ తన అక్కకు ఫోన్ చేసి, "నేను శనగ మాత్రలు మింగాను" అని చెప్పడంతో కుటుంబ సభ్యులు అలర్ట్ అయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు పొలం వద్దకు చేరుకుని హరికృష్ణను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకెళ్లారు. అయితే, ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో బెంగళూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచాడు. ఈ ఘటనకు వ్యక్తిగత కారణాలే కారణమని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషాద ఘటన గ్రామంలో విషాదం నింపింది. హరికృష్ణ మృతికి గ్రామస్థులు, బంధువులు సంతాపం తెలియజేస్తున్నారు.

## 21వ జాతీయ పశుగణను వేగవంతం చేయండి

-పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

-ఉరవకొండ కార్యాలయంలో డివిజినల్ సమీక్షా సమావేశం

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

21వ అఖిల భారత పశు గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా వేగవంతంగా పూర్తీ చేయాలని పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి . వె ం క ట ే ష్ సూచించారు. పట్టణంలోని పశుసంవర్ధకశాఖ కా ర్యా ల య ం ల ో బుధవారం ఉరవకొండ డివిజినల్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ డాక్టర్ జి.వెంకటేష్ మాట్లాడుతూ పశు గణన కార్యక్రమం నిర్వహించడానికి ఫిబ్రవరి 28 వరకు గడువు ఉన్నా ఆలోపే పూర్తీ చేసి క్రాస్ చెక్ చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ ద్వారా నిర్మించే పశువుల పాకలు, గోకులం దరఖాస్తులు, గొర్రెలు, మేకల్లో, పశువుల్లో నట్టల నివారణ టీకాలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి ఏడీలు, పశు వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఏడీలు డాక్టర్ శ్రీనివాసగుప్త, డాక్టర్ నాగలింగేశ్వరరెడ్డి, డాక్టర్ పెద్దన్న, డాక్టర్ ఉమామహేశ్వర, టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ శర్మ, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శి శంఖారావం సభను విజయవంతం చేసిన హిందువులకు కృతజ్ఞతలు

అమరాపురం జనవరి 8 ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడ నందు నిర్వహించిన హైందవ శంఖారావం సభను విజయవంతం చేసిన హిందూ సోదరులకు శ్రీ సత్యసాయి జిల్లావిశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గోసాయి హరిప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి మరియు మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి శంఖారావ సభకు విచ్చేసిన హిందూ సోదరులకు విశ్వహిందూ పరిషత్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హిందువుల యొక్క ఐక్యతను చట్టడంతోపాటు హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం చేపట్టిన మహా యజ్ఞంగా ఈ కార్యక్రమాన్ని లక్షలాది హిందూ సోదరులు పాల్గొనడం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

-సంక్రాంతిను పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత ఆధ్వర్యంలో నిర్వహణ

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త



డిగ్రీ కళాశాల ఆవరణంలో ముగ్గురు వేస్తున్న విద్యార్థినులు

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవరణంలో బుధవారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు జరిగాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత విభాగాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అధ్యక్షతన ముగ్గుల పోటీలు జరుగగా విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ రకాల ముగ్గులువేసి వాటిని రంగులతో నింపగా అందరినీ ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి. వెంకటరాముడు, ఎం.పరమేష్, డా॥కృష్ణవేణి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలి

-సమీక్షా సమావేశంలో సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి

అ ం గ న్ వా డీ కేంద్రాలను నిర్దేశించిన సమయానికి అనుగుణంగా తెరిచి శుభ్రంగా ఉ ం చు కు న ే లా చూడాలని ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి న సూ చి ం చా రు. పట్టణంలోని ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, టీనేజ్, గర్భవతులు, బాలింతల గృహాలను సందర్శించి వారికి జాగ్రత్తలను తెలియజేయాలన్నారు. బాల్య వివాహాలు జరుగుకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 5 సంవత్సరాలోపు పిల్లల్లో ఎస్ఏఎం, ఎస్యుడబ్ల్యూ ఉన్న పిల్లల గృహాలను వారానికి ఒకసారి సందర్శించి వారు సాధారణ స్థితికి వచ్చేలా కృషి చేయలన్నారు. పోషణ వాటిక కింద మంజూరు అయిన 22 అంగన్వాడీ కేంద్రాల్లో పండ్ల మొక్కలు, ఆకుకూరల తోటల పెంపకాలు చేపట్టి గర్భిణీ, బాలింతలకు వాటిని అందించాలన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం గూర్చి ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ నెలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల మధ్య వయసుగల డ్రాప్ అవుట్ బాల బాలికలను గుర్తించి వారితో ప్రతి సచివాలయం వారిగా గ్రూపులను ఏర్పాటుచేసి వారికి తగిన సలహాలు, సూచనలు ఇస్తూ సహకారం అందించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ కార్యాలయాలు సిలబస్ ప్రకారం నిర్వహించాలని సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ సీడీపీఓ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్సీని కంబళిహారంతో సన్మానించిన టిఎన్టియుసి అధ్యక్షుడు రాజు



గుండుమల తిప్పేస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

గుడిబండ జనవరి 8 ప్రభాతవార్త:

మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లను మడకశిర నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షుడు బాలేపల్లి రాజు మర్యాదపూర్వకంగా కలిసి వారిని కంబళి హారంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, కౌన్సిలర్ ఉమాశంకర్, తెదేపా మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవికుమార్,మాజీ సర్పంచ్ లు నారాయణప్ప,మాంతెష్, మాజీ ఎంపీటీసీ పురుషోత్తం తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ

అమరాపురం జనవరి 8 ప్రభాతవార్త



క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

అమరాపురం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంబుధవారం ఎంఈఓ 1 రాఘవయ్య ఎంఈఓ 2 వెంకటరమణ నాయక్ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అమరాపురం మండల ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వడిగేపల్లి డీలర్ షిప్...తెలుగు తమ్ముళ్ల చేతికి

- చౌక ధాన్య డిపోను ప్రారంభించిన సర్పంచ్ నరసింహమూర్తి, బెళ్ళల చెరువు చంద్ర

గోరంట్ల జనవరి 8 ప్రభాతవార్త



ఎఫ్సీషాప్ను ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని వడిగేపల్లి పంచా యతీ కేంద్రంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ మరియు వి ం ద ా పు ర ం పార్లమెంటు సభ్యులు బి. కె.పార్థసారథి ఆదేశాల మేరకు బుధవారం వడిగేపల్లి లో 40 ఏళ్ల తరువాత తెలుగుదేశం పార్టీ కి చెందిన వ్యక్తి కి ప్రభుత్వ చౌకదుకాణం కేటాయించడం జరిగింది.1248030 షాపు బుధవారం ప్రారంభించారు. డీలర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సవితమ్మ కి మరియు బి. కె. పార్థసారథి కి స్థానికంగా సహకరించి న నాయకులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరసింహ మూర్తి, రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్ బెల్లాలా చెరువు చంద్ర ఆదినారాయణ,చంద్ర నాయక్,సాలెప్ప, నారెప్ప, గిరన్న రామంజి, రామంజి,బోయలపల్లి రవి,పులగుర్ల పల్లి నరసింహ మూర్తి,లక్ష్మన్నా క్లస్టర్ ఇన్చార్జి మనోహర్, ఇర్షాద్,గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకుడు గంగినేని దేవరాజ్ వైభవంగా జన్మదిన వేడుకలు

పావగడ, జనవరి 8 ప్రభాతవార్త



విద్యార్థుల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సమాజ సేవకుడు గంగినేని దేవరాజ్

పా వ గ డ లో సమాజ సేవకుడు, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు గంగినేని దేవరాజ్ 49వ సంవత్సరం పుట్టినరోజు వేడుకలను బుధవారం అభిమానులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పళవల్లిలోని పళ్లవరాయ గ్రామంతర ప్రౌడశాలకు ఉచితంగా ల్యాప్ టాప్ను అందించారు. విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతపురం నాగలమడకలోని స్వామి వివేకానంద గ్రామాంతర ప్రౌడశలలో 70 మంది విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం దేవరాజ్ తన అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పళవల్లి గ్రామ పంచాయితీ అధ్యక్షుడు దినేష్ నల్లాని సురేంద్ర, కెంచగానహల్లి గోవిందప్ప, అమిలినేని మూర్తి, అమిలినేని, నరేష్, అన్నదానపుర జయరాం, గంగవరం గోవిందు, హెల్త్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్, తరకారి కృష్ణమూర్తి, తిరుమణి మురళీ, అమర్నాథ్, భూపూర్, ఈశ్వర్, గంగాధర్నాయుడు, ఆయా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లో ఓల్టేజితో ఇబ్బందులు

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు దృష్టికి తెచ్చిన రైతులు

అగళి, జనవరి 8 ప్రభాతవార్త

అగళి మండలంలోని రైతులు లో ఓల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆలూడి, హెచ్డి హళ్లి పంచాయితీ, కోడిపల్లి పంచాయితీ రైతులు లో ఓల్టేజి సమస్యను ఎదుర్కొంటున్నారు. లో ఓల్టేజీ సమస్య మూలంగా మోటార్లు రన్ కావడం లేదని, ఫలితంగా వక్కతోటలు, కొబ్బరి తోటలతోపాటు పూల తోటలు, ఇతరాత్ర మిరప, వేరుశనగ, కూరగాయల పంటలు నీరులేక వాడిపోతున్నాయని,లో ఓల్టేజీ సమస్యను తీర్చాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ప్రయోజనం లేదని, లోఓల్టేజీ సమస్యను టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశ ంపార్టీ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి దృష్టికి రైతులు తీసుకుపోగా అప్పటికప్పుడే ట్రాన్స్కో డిఈఓ ఫోన్లోమాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఆలూడి, తదితర ప్రాంతాలకు కొత్త విద్యుత్ సబ్స్టేషన్లను మంజరు చేస్తామని తెలిపారు. సరఫరా అవుతున్న కరెంటులో ఎక్కడికక్కడ సర్దుబాటు చేసి రైతులకు లో ఓల్టేజి సమస్య లేకుండా రైతులను కాపడాలని, ఫోన్లో ట్రాన్స్కో డిఇని ఆదేశించారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, క్లస్టర్ ఇన్చార్జ్ శివకుమార్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు భసవరాజు, నరసింహయ్య, సర్పంచు నరసింహమూర్తి, కన్వీనర్ దాసిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్, రవికుమార్, డీలర్ రాజన్న, భూతరాజు, టిపుడి రాజన్న, దేవరాజు, తిప్పేస్వామి, వికాస్, నందీష్, తిప్పేస్వామి, సునీల్ రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రమాదంలో గాయపడిన మాజీ ఎంపిటిసిని పరామర్శించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, జనవరి 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోడిపల్లి పంచాయితీ కోడిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మల్లిక ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కాలుకు, తలకు బలమైన గాయాలు కావడంతో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి గాయపడిన వ్యక్తిని పరామర్శించి ధైర్యం నూరి పోశారు. పార్టీ అండగా ఉంటుందని, భయపడాల్సిన పని లేదని వారు తెలిపారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, క్లస్టర్ ఇన్చార్జ్ శివకుమార్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు భసవరాజు, నరసింహయ్య, సర్పంచు నరసింహమూర్తి, కన్వీనర్ దాసిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్, రవికుమార్, డీలర్ రాజన్న, భూతరాజు, టిపుడి రాజన్న, దేవరాజు, తిప్పేస్వామి, వికాస్, నందీష్, తిప్పేస్వామి, సునీల్ రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## కులగనన తప్పొప్పులను సరిచేసిన ఎంఆర్పిఎస్

రాయదుర్గం రూరల్, జనవరి 08 ప్రభాతవార్త:



కులగనన తప్పొప్పులను పరిశీలిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాయదుర్గం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన కులగనన సచివాలయంలో ఎస్సీ జాబితాలను ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ ఆధ్వర్యంలో తప్పొప్పులను సరిచేశారు. బుధవారం మండలంలోని మెచ్చిరి, మల్లాపురం, పల్లేపల్లి తదితర గ్రామాల్లో పర్యటిచారు. ఈ సందర్భంగా జాబితాలో తప్పొప్పులను సరిచేసి వారి పేర్లు కొంతమంది లేవని, వాటిని కూడా చేర్చాలని గ్రామ సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కులగణనపై ఈ నెల 12వ తేదీ వరకు మరొక్కసారి అవకాశం కల్పించిదని, కనుక ప్రతి మాదిగ పల్లెలో దండోరా వేయించి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.హీరేహాళ్ మండల ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి మల్లేష్, గుమ్మఘట్ట మండల ఎంఆర్పిఎస్ నాయకులు గలగల శీను మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు ఎం.గోపాల్, రాయదుర్గం మండల నాయకులు మెచ్చిరి రుద్రప్ప, రాము, మర్రిస్వామి తదితరులు, కుల పెద్దతు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్జగన్ను కలిసిన బిటిపి గోవిందు.

గుమ్మఘట్ట, జనవరి 08 ప్రభాతవార్త:



మాజీ సీఎం జగన్తో చర్చిస్తున్న బిటిపి గోవిందు.

ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం వైయస్ జ గ న్ మో హ న్ రె డ్డి ని తాడేపల్లి కార్యాలయంలో బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బిటిపి గోవిందు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి క్షేమాన్ని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. రాయదుర్గం నియోజకవ్గంలో ఉన్నటు వంటి వైయస్ఆర్ కాంగ్రెస్పార్టీ రాజకీయ విషయాలను పార్టీ నాయకులను, కార్యకర్తల బాగోగులను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. దళితుల సమస్యల విషయంపై వైసిపి రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి బిటిపి గోవిందు జగన్ దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే రోజుల్లో కృషి చేయాలని, కార్యకర్తలు పార్టీ నేతలు ఐక్యమత్యంతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని జగన్ సూచించారన్నారు.

**జడ్పిటిసి మహేష్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిటిపి గోవిందు....**

గుమ్మఘట్ట మండల జడ్పిటిసి పిఎస్.మహేష్కి జన్మదిన సందర్భంగా రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి బిటిపి గోవిందు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. నిండు ఆయురారోగ్యాలతో అష్టేశ్వర్యాలతో ఉండాలని, ఆ దేవుని ఆశీస్సులు మీకు మెండుగా ఉండాలని, ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని వినతి

గుత్తి, జనవరి 8 ప్రభాతవార్త

తమ న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ నెల 10 నుండి రిలే నిరాహారదీక్షలు చేపడతామని మున్సిపల్ కార్మికులు పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, జిఓ నెంబర్ 36ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ జబ్బార్మియాకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల సంఘాల నాయకులు రాజా, మురళి, రవిశంకర్, ఆది, నరసింహ, రాజ్కుమార్, ముత్యాలు, శేఖర్, సూరి, రామాంజనేయులు, మహేష్, పాల్గొన్నారు.



కమీషనర్కు వినతిపత్రంనఅందచేస్తున్న దృశ్యం

## విద్యార్థినీలకు స్పోర్ట్స్ కిట్లను అందించిన సీఐ

డి.హీరేహాళ్, జనవరి 08 ప్రభాతవార్త:



విద్యార్థునులకు స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న సీఐ వెంకటరమణ

మహాత్మాజ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు సీఐ వెంకటరమణ, ఎస్సై గురుప్రసాద్రెడ్డితో కలిసి స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థినులకు, ఉపాధ్యాయ బృందంతో కలిసి పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి ఆటలతో విద్యార్థినులకు దేహదారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థులతో మమేకమై విద్యార్థులు చదువులోనూ, ఆటలోనూ మంచి ప్రావీణ్యత కలిగి స్కూలుకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తెచ్చే లాగా ఉత్తమ పౌరురాలుగా నిలవాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసులను ఎల్లవేళలా సంప్రదించవచ్చని తెలిపారు.

## నార్సింపల్లిలో...సీజనల్, వైరస్ వ్యాధులపై అవగాహన.

గోరంట్ల జనవరి 8 ప్రభాతవార్త



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది.

మండలంలోని నార్సింపల్లి పంచాయతీ కేంద్రంలో బుధవారం స్థానిక వైద్య బృందం సీజనల్ వ్యాధులు మరియు వైరస్ల వచ్చే వ్యాధులపై గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శృతి ఎం పి హెచ్ ఈ ఓ రమణ ఆధ్వర్యంలో అవేర్నెస్ క్యాంపు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని రచ్చబండ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో వ్యాధుల నివారణ కోసం ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది ప్రజలకు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల దృశ్య ప్రజలు మాస్కులు ధరించాలని, చేతులు శుభ్రంగా కడుకోవాలని, వేడి నీటిని తాగాలని, ఊపిరితిత్తుల సమస్యలు వస్తే వెంటనే జాగ్రత్త పడాలని, దూర ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని, ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చిన స్థానికంగా ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో దివ్య, ఈశ్వరమ్మ,, సరస్వతి, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శబరి కొండకు బయలుదేరిన అయ్యప్పలు.

రొద్దం. జనవరి 8 ప్రభాతవార్త.



అయ్యప్పల ఇరుముడి కార్యక్రమానికి హాజరైన తెదేపా నాయకులు.

41 రోజు కఠిన దీక్ష ఉపవాసాలు భ క్తి శ్ర ద్ధ ల తో అయ్యప్ప మాల ధరించి చివరి రోజున గు రు స్వా ము ల ఆధ్వర్యంలో ఇరుముళ్ళు కట్టుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు భారీ ఎత్తున తరలివచ్చారు గురు స్వాములు చంద్రశేఖర్ వీరాంజనేయులు రామ్మోహన్ ల కుటుంబ బంధువుల మిత్రులు శ్రేయోభిలాషులతో మాల ధరించిన అయ్యప్ప స్వాములతో రొద్దకాంబ దేవి ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది ఈ సందర్భంగా తెదేపా నాయకులు కుటుంబ సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు స్వాములకు వీడ్కోలు పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు నరహరి శ్రీనాథ్ పవన్ కుమార్ నరసింహులు పుల్లప్ప సిద్దన్న తిరుపాల్ నాయుడు పెద్ద చిక్కల్ రెడ్డి అక్బర్ లింగప్ప హనుమన్న ఆదిశేషు అంజి శంకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## పేకాట రాయుళ్లు అరెస్ట్

కంబదూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త



అరెస్ట్ అయిన పేకాట రాయుళ్ళను పోలీసులు మీడియాకు చూపుతున్న దృశ్యం

మండల పరిధిలోని కురాకులపల్లి గ్రామ శివారుల్లో ఉన్న అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు రాబడిన సమాచారం మేరకు బుధవారం కంబదూరు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలసి పేకాట స్థావరం పై దాడులు చేపట్టగా , 11 మందిని అదుపులోకి తీసుకుని 13 మోటర్ సైకిల్ వాహనాలను స్వాదీనపర్చుకున్నారు.వారి నుండి 34 వేల 160 రూపాయల నగదును పట్టుకుని వారందరిపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా అక్కడి నుండి పరారైన మరో 6గురి పై కూడా కేసు నమోదు చేశామని ఆయన మీడియా కు తెలిపారు.

## ఎవరి భూమిని అన్యాయంగా ఆక్రమించుకోలేదు.

- 2007వ సంవత్సరంలోనే అప్పటి ప్రభుత్వం నాకు భూమి పట్టా ఇచ్చింది. - పరిశీలించి న్యాయం చేయాలని వినతి.

రొద్దం. జనవరి 8 ప్రభాతవార్త.



డిప్యూటీ తాసిల్దార్కు వినతి పత్రం ఇస్తున్న డీలర్ పద్మావతి ఉమాశంకర్.

రొద్దం గ్రామ పొలంలో 16613 విస్తీర్ణంలో 485 సెంట్ల అసైన్మెంట్ భూమిని 2007వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నా పేరిట పట్టా భూమిని మంజూరు చేసిందని గత మూడు రోజుల నుండి యూట్యూబ్ సోషల్ మీడియా పత్రికల్లో అసత్య ఆరోపణలు మాపై వస్తున్నాయని అన్యాయంగా వేరొకరి భూమిని ఆక్రమించుకున్నానని కొంతమంది ఉద్దేశంగా మాపై బురద జలుతున్నారని రికార్డులను పరిశీలించి నిరుపేదలైన మాకు న్యాయం చేయాలని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు చాకలి పద్మావతి ఉమాశంకర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి భర్తఉమాశంకర్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా 16613 సర్వే నంబర్లో 485సెంట్ల భూమిలో దాదాపు నాలుగు లక్షల రూపాయలు వెచ్చించి భూమి చదును చేసి కంది పంట వేశాను అందులోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గుంతలుతీయించి 382 మామిడి మొక్కలు నాటి వాటి సంరక్షణ కొరకు నీటి ట్యాంకర్లతో తడులు ఇవ్వడం జరిగిందని ఈ క్రమంలోనే రొద్దం గ్రామానికి చెందిన చిన్న మహమ్మద్ సాబ్ కుటుంబ సభ్యులు మా పొలంలోకి వెళ్లి గుంతలు పూడ్చేసి మొక్కలు పెరికేసారని తెలియజేశాడు ఇదే విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా భూమి పట్టా రికార్డులను పరిశీలించి చర్యలు చేపడతామన్నారు రొద్దం ఎస్సై నరేంద్రపై చిన్న మహమ్మద్సాబ్ కుటుంబీకులు అనవసరమైన నిందలు వేశారని వారి కర్తవ్యం మేరకే బాధితులు ఇద్దరినీ పిలిపించి మాట్లాడరని తెలియజేశారు రికార్డులను పరిశీలించి మాకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

